APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 236 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, జులై 27, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## కార్గిల్ అమరులకు..

# ప్రధాని మోడీ నివాళి

దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు.

- లద్దాఖ్,జూలై26(పీపుల్స్ మోటివేషన్)

6

- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- సైనికుల త్యాగాలను దేశం మరవదు
- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
- షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం



# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం

**భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా నిర్ణయం**
**ప్రజాభిప్రాయంతో పాటు...అఖిలపక్షంలో చర్చ**
**అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు**
**అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):

ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.




## రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

అదేదో అసెంబ్లీకి వచ్చి చేస్తే..సమాధానం ఇచ్చేవాళ్లం
జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

7



## పంప్‌హౌస్‌లు మీరు ఆన్ చేస్తారా..మమ్ములను చేయమంటారా?

అసెంబ్లీ ముగిసేలోగా కాళేశ్వరం పంపులు ఆన్ చేయండి
లేకుంటే రైతులతో వచ్చి మేమే ఆన్ చేస్తాం
కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు
రోజుకు 2 టిఎంసిలు ఎత్తి పోసే అవకాశం
ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు
కాళేశ్వరంపై సర్కార్‌కు కెటిఆర్ అల్టిమేటమ్
బిఆర్ఎస్ బృందంతో కలసి పంపుహౌజుల పరిశీలన

6



## భగవంతుని సేవలో అందరం పాలుపంచుకుందాం...

దేవదేవుని ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలి...
చంద్రబాబు సారధ్యంలో సుభిక్ష ష్ట్రంగా రూపొందాలి...
టీటీడీ నిత్యాన్నదాన పథకానికి కూరగాయల అందజేత
దాతలను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు

7



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## సంపాదకీయం

# హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు !

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్‌ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి. సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు, 27 మునిసిపాలిటీలు, 33 పంచాయ తీలను కలుపుకొని స్వయం ప్రతిపత్తితో ఉండేలా హైడ్రాను అందుబాటులోకి తెచ్చారు. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం సరికొత్తగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను అందుబాటులోకి తెచ్చింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో రాత్రికి రాత్రే మట్టిపోస్తూ చెరువులను నామరూపం లేకుండా పూడ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాల తో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷-లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేసుకుంటారు. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించనున్నారు. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పని తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. ఇలా, నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో ఆవిర్భవించిన 'హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ ప్రాధికార సంస్థ హైడ్రా పనితీరుతో నగర రూపురేఖలు మారనున్నాయి.

# కేంద్రంలో రాజీరాజకీయాల్లో జగన్, కెసిఆర్

**చక్రం తిప్పే అవకాశం తప్పడంతో కొత్త ఎత్తులు**
**బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్ దగ్గరకు జగన్**
**మారుతున్న రాజకీయ సమీకరణాలు**





**న్యూఢిల్లీ,జూలై26(పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్రంలో మూడోమారు అధికారం దక్కించుకున్న బిజెపి రాజకీయ దోబూచు లాడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలతో లోపాయకారి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు ఎంపిలు ఉన్నారు. రాజ్యసభలో బిజెపికి బలం లేదు. అందువల్ల వీరిని చేర్చుకుంటారన్న ప్రచారం ఉంది. అలాగే లోక్‌సభలో కూడా బిజెపికి సంపూర్ణ మెజార్టీ లేదు. అందువల్ల రానున్న కాలంలో అక్కడా బలం పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పుడు వైకాపాకు చెందిన ఎంపిలు నలుగురు బిజెపిలోకి వెళతారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇరు పార్టీలకు ఇది అవసరం కనుక అలా జరగవచ్చు. ఈ క్రమంలోనే ఈ రెండు ప్రాంతీయ పార్టీల నేతు కూడా తమకు ఏది మేలో అన్న ఆలోచనలో సాగుతున్నారు. జగన్ ఢిల్లీ ధర్నాతో కాంగ్రెస్‌కు దగ్గర కావాలని చూస్తున్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది. అధికారంలో ఉండగా ఈ రెండు పార్టీలు కలసి నడిచారని అందరికీ తెలుసు. బీఆర్ఎస్, వైసీపీకి వచ్చే ఎంపి సీట్లతో ఢిల్లీలో చక్రం తిప్పవచ్చని రెండు పార్టీల నేతలు అనుకున్నారు. గతంలో ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఏపీకి ప్రత్యేకహోదా కోసం పోరాడతానని కేసీఆర్ కూడా చెప్పారు. అయితే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు దెబ్బ తగిలింది. ఢిల్లీ రాజకీయ పరిణామాలు వీరి పార్టీలకు ఎప్పుడూ అనుకూలంగా మారలేదు. దీంతో అవకాశం కోసం ఎదురు చూస్తూ వచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసం వైసీపీ నేతలు గట్టిగానే ప్రయత్నించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. ఏపీలో వైసీపీ గెలుస్తుందని తమకు సమాచారం ఉందని కెసిఆర్, కెటిఆర్‌లు పదే పదే ప్రచారం చేసినా ..వైసీపీకి కాలం కలసి రాలేదు. దీంతో జాతీయ రాజకీయల్లో వీరికి పాత్రేమీ లేకుండా పోయింది. బీఆర్ఎస్, వైసీపీలకు ఇప్పుడు తమకో అండ ఉండాలని జాతీయ స్థాయిలో ఎవరి రాజకీయాలు వారు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ అని వార్యంగా బీజేపీకి దగ్గరవుతోంది. అంతే అనివార్యంగా కాంగ్రెస్‌కు జగన్ దగ్గరవుతున్నారు. బీజేపీ నుంచి తన పార్టీకి పొంచి ఉన్న పెనుముప్పు నుంచి తప్పించుకునేందుకు, కవితను జైలు నుంచి బయటకు తెచ్చేందుకు బీఆర్ఎస్ కు మరో మార్గం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అందుకే బీజేపీతో విలీన ఫార్ములాపై చర్చించి వచ్చారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే బీజేపీపై విమర్శలు చేయడం లేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. బడ్జెట్‌పైనా నోఉ మెదపకపోవడం అంతులో భాగమే అంటున్నా... బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ రాలేదని రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు కానీ బీజేపీని పల్ఎలెత్తు మాట అనడంలేదు. అసెంబ్లీలోనూ అదే వరుస. రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడుతూ.. చీల్చి చెండాడుతానని అటున్న కేసీఆర్ .. కేంద్రంపై నోరు మెదపడం లేదు. వైసీపీ ఇప్పుడు కాంగ్రెస్ కూటమి వైపు వెళ్తోంది. షర్మిల రూపంలో ఏపీ కాంగ్రెస్ వైసీపీకి ముప్పుగా మారుతుందన్న స్పష్టత రావడంతో కాంగ్రెస్ కూటమి వైపు వెళ్లిపోతున్నారు. ఇండీ కూటమి వైపు వెళ్లానని చెప్పడానికే ఆయన ఢిల్లీ ధర్నాను ఉపయోగించుకున్నారని ఎవరికైనా అర్థమవుతుంది. అన్నీ ఆలోచించే జగన్ ఇండీ కూటమి నేతల మద్దతు తీసుకున్నారు. బీజేపీకి ఆయన మరోసారి దగ్గరయ్యే అవకాశాలు లేవు. మొత్తంగా బిజెపికి చేరువగా బిఆర్ఎస్, కాంగ్రెస్÷-కు చేరువగా జగన్ రాజకీయాలు సాగుతున్నాయని చెప్పవచ్చు. రాజకీయాల్లో శతృత్వం ఉండదు కనుక ఎవరు ఎవరినైనా ఆదరించవచ్చు.

## అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

**తిరుగు ప్రయాణపై స్పష్టత ఇవ్వని నాసా**

**టెక్సాస్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా-భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఇంకా అంతరిక్ష కేంద్రంలోనే ఉన్నారు. ఆమె రాక మరింత ఆలస్యం అవుతున్నది. ఇప్పటికే ఆమె తిరుగుప్రయాణం నెల రోజుల ఆలస్యమైంది. తిరిగి భూమికి వచ్చే బోయింగ్ వ్యోమనౌకలో సమస్యలు తలెత్తడంతో .. ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ .. స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకున్నారు. అంతరిక్ష కేంద్రానికి వెళ్లి జూన్ మధ్యలోనే తిరిగి రావాల్సిన ఇద్దరు వ్యోమగాలు.. బోయింగ్ వ్యోమనౌకలో థ్రస్టర్ ఫెయిల్యూర్‌తో అక్కడే ఉండిపోయారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో.. హీలియం వాయువు లీకవుతున్నట్లు కూడా గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు వ్యోమగాములను నాసా అక్కడే ఉంచేసింది. వ్యోమగాములు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదని, ఇంకా ఆ తేదీని నిర్ణయించలేదని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ తెలిపారు. స్టార్‌లైనర్‌లోనే విల్మోర్, విలియమ్స్‌ను తీసుకురావడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో.. బ్యాకప్ ఆప్షన్లను కూడా పరిశీలిస్తున్నట్లు స్టిచ్ వెల్లడించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా కూడా వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాసా వద్ద ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటాయన్నారు. స్టార్‌లైనర్‌లో ఉన్న అయిదు థ్రస్టర్లు విఫలం అయ్యాయని, జూన్ ఆరవ తేదీన స్పేస్‌స్టేషన్‌తో డాకింగ్ సమయంలో ఈ సమస్య వచ్చినట్లు ఇంజినీర్లు చెప్పారు. దీంట్లో నాలుగు థ్రస్టర్లను రీయాక్టివేట్ చేసినట్లు నాసా పేర్కొన్నది. స్టార్‌లైనర్‌లోని థ్రస్టర్లను ఈ వారం చివరలో పరీక్షిస్తామని, మరింత డేటా సేకరించి సమీక్ష నిర్వహించనున్నట్లు బోయింగ్ అధికారి మార్క్ నప్పి తెలిపారు.

## చెడు వ్యసనాలతో చిన్నచూపు!
## (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

ఋగ్వేదంలో ఎన్నో సూక్తాలు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

## నిరాశ కలిగించిన కాంగ్రెస్ బడ్జెట్

**దశదిశ లేదన్న మాజీమంత్రి వేముల**

**నిజామాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**



రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పసలేనిదిగా ఉందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్ దశ దిశ లేకుండా ఉందని, ఇది తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ అని అభివర్ణించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన ఆరోపణలకు సమాధా నం ఇవ్వకుండా విమర్శించడం సరికాదన్నారు. పదేళ్లలో అన్నిరంగా లను అభివృద్ధి చేసిన గనత కెసిఆర్‌దని అన్నారు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాల ప్రస్తావనే లేదని, ఆరుగ్యారంటీలను పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని నిందించారని, భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారని.. చెప్పారు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించిందని, కోటి మంది మహిళలు నెలకు రూ. 2500 కోసం ఎదురుచూస్తున్నారని, ఎనిమిది నెలల్లో మహిళలకు రూ.20వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడ్డదని చెప్పారు. ఆసరా పింఛను రూ. 4 వేలు ఇస్తామని బాండు పేపర్ మీద రాశారని, మరి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, స్కూటీలు ఇస్తామన్నారని వాటి ప్రస్తావన ఏదని నిలదీశారు. కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా లేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి మొండిచేయి చూపారని, చేనేత కార్మికులకు గుండు సున్నా చూపారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకపోతే రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతున్నదని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తక్కువ మందికి రుణమాఫీ చేసినందుకు సంబురాలు చేసుకోవాలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది రైతులకు లబ్ది చేకూరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కేవలం 94వేల 566 మంది రైతులకు రూ.459 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. రైతు సంక్షేమం కోసం ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు తలపెట్టని కార్యక్రమాలను కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. 60 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, రైతుబీమా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వానకాలం సీజన్‌కు సంబంధించి ఎకరానికి రూ.7500 చొప్పున రైతుభరోసా ఇవ్వాల్సి ఉండగా రూ.11,250 కోట్లు ఎగ్గొట్టి ఆ డబ్బులతో రుణమాఫీ కింద రూ.6098 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఏదో ఘనకార్యం చేసినట్లుగా గోబెల్స్ ప్రచారాన్ని కాంగ్రెస్ చేస్తుండడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మోసానికి రైతులు సంబురాలు చేసుకోవాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తం రుణమాఫీని 37లక్షల మంది రైతులకు వర్తింపజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు, లోన్ రీషెడ్యూల్, ఆదాయ పన్ను పేరిట కొర్రీలు పెట్టి 26లక్షల మంది రైతులను ఏరి పారేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడు కేవలం 11లక్షల మంది రైతులకు కుదించి రుణమాఫీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు చేసుకునే రైతు కుటుంబాలు, చిన్న వ్యాపారాలు చేసుకునే రైతులకు కూడా రుణమాఫీ అమలు చేయాలని వేముల డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । జులై । 27 । 2024



# నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ





## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై గత రెండు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నంద్యాల పట్టణ పరిధిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈ డ్రైవ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలో నంబర్ ప్లేట్ లేని 52 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమాన విధించడం జరిగింది. అనంతరం వారు సదరు వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్ తెచ్చిన తర్వాత వాహన ధ్రువపత్రాలను పరిశీలించి సదరు వాహనాలను సంబంధిత వ్యక్తులకు అప్పగించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ నంద్యాల జిల్లా అంతట ఈ స్పెషల్ డ్రైవర్ నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ వారి వెహికల్ కు సంబంధించిన నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని మరియు మోటర్ వెహికల్ పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని మరియు రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేశారు.

## రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు భూషణం, భాస్కర్




**నంద్యాల, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

నవంబర్ 3,4,5 తేదీలలో అనంతపురం నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు ఈ భూషణం కె. భాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక నంద్యాల పట్టణంలో న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పవన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఈ.భూషణం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం అనంతపురం నగరంలో రాష్ట్ర క్లాసులు మరియు జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. దేశ విద్యా వ్యవస్థకు ఈ నూతన జాతీయ విద్యా విధానం పేను ప్రమాదమని అన్నారు. దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్య కోసం నీట్ పరీక్ష రాశారని, కానీ ఎన్టీఏ అనే సంస్థ అవినీతికి పాల్పడి పరీక్ష పేపర్ను లీకేజ్ చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం తక్షణమే నీట్ పరీక్ష నిర్వహించి రాష్ట్రాలకు అప్పగించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ ద్వారా గత ప్రభుత్వం 18వేల ప్రాథమిక పాఠశాల మూసివేశారు. దానికి సంబంధించి 84,85 117 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అనంతపురం నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, పీ డీ ఎస్ యూ ఉపాధ్యక్షుడు మద్రిస్వామి కోశాధికారి సాయి నాయకులు ప్రవీణ్,సుధీర్,మొదలైన వారు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ నూతన కమిటీ ఎన్నిక




**కర్నూలు, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నూతన రాయలసీమ విశ్వవిద్యాలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సూళ్ళురు యచంద్ర పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలను సరస్వతి నిలయాలుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యార్థులమైన మనపై ఉంటుందని, విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా విద్యార్థులమైన మనమే ముందడుగు వేసి ఉన్న అధికారుల దృష్టికి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. విశ్వవిద్యాలయ కమిటీని రాష్ట్ర కార్యదర్శి ప్రకటిస్తూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా ఆర్తి నాయక్, యూనివర్సిటీ కార్యదర్శిగా రాజు విద్యార్థి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ ఆర్గనైజషన్ సెక్రటరీ అశోక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి,జిల్లా టెక్నికల్ కన్వీనర్ లోకేష్,తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## "రజత్ జయంతి వర్ష్ " పేరుతో కార్గిల్ 25వ విజయ్ దివస్ వేడుకలు

బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున

**నంద్యాల, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**



కార్గిల్ యుద్ధంలో పోరాడిన సైనికుల గౌరవార్థం 1999 జులై 26 వ తేదీన నుండి ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే.బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ భారతదేశమంతటా మరియు రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేటు వద్ద ప్రతి సంవత్సరం అమర్ జవాన్ జ్యోతి వద్ద అమరులైన వీర సైనికులకు నివాళులు అర్పిస్తారు.1999 జులై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా కార్గిల్ విజయ దినోత్సవం జరుపుకుంటున్నారని మీడియాతో పేర్కొన్నారు. కార్గిల్ 25వ విజయ్ దివస్ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్గిల్ లోని యుద్ధ వీరుల స్మారకాన్ని సందర్శించి యుద్ధంలో అమరులైన వీర సైనికులకు నివాళులర్పించడం మరియు రజత్ జయంతి ఉత్సవ్ పేరుతో 25వ కార్గిల్ విజయ్ దివస్ ఉత్సవాలను నిర్వహించడం అమరవీరులకు ఇచ్చే సముచిత గౌరవం అని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశ బహిర్గత, అంతర్గత భద్రత కోసం రక్షణ కోసం కృషి చేస్తున్న తీరుకు నిదర్శనం ఇటీవల జమ్మూ కాశ్మీరులో సైనికులను హతమార్చిన ఉగ్రవాదులను అంతం చేసే దిశగా ఆపరేషన్ సర్ప్ వినాష్ 2 ప్రారంభించడం పట్ల భారతీయుడుగా గర్వపడుతున్నాను అని మీడియాతో పేర్కొన్నారు. దీనితో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని బిజెపి యొక్క నినాదం మొదట దేశం తర్వాత పార్టీ అని మరొక్కసారి ఋజువైంది అని,ఈ విషయాన్ని దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ముఖ్యంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా అబద్ధాలను ప్రచారం చేసే ఇండియా కూటమి నాయకులు ప్రధాని నేతృత్వంలో రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను గుర్తించాలని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొనడం జరిగింది.

## ఆషాడ మాస మహిళా గోరింటాకు పండగ



**పెబ్బేరు, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీలో ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్య వైశ్య మహిళలు గోరింటాకు పండగ ను ఘనంగా జరుపుకొన్నారు. అదేవిధంగా ఆలయ అర్చకులు అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఒకరికొకరు చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు కవిత, రాధికా, నిర్మల, భార్గవి, గీత, సుమలత, లత, శ్రీలత, రమాదేవి, లక్ష్మి, సంధ్య, భాగ్యలక్ష్మి, అరుంధతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ దివాస్

**కర్నూలు, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**



శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కర్నూలు నగర శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవాన్ని టౌన్ మోడల్ కళాశాల నందు సెమినార్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సూళ్లూరు యాచంద్ర అలాగే రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. భారతదేశం మొత్తం మీదుగా సరిహద్దులలో సైనికులు సాధించినటువంటి 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అడుగుపెట్టిన సందర్భంగా వీర జవాన్లను స్మరించుకుంటూ విద్యార్థులమైన మనమందరం వారి యొక్క ఆశయాలు సాధించే దిశగా దేశహితం కోసం పనిచేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ మోడల్ కళాశాల కళాశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్నపాల్గొనడం జరిగింది.

## జింకల బారి నుండి రైతులను కాపాడండి

రైతు, వ్యవసాయం సంఘాలు

**దేవనకొండ, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని కుంకనూరు, పొట్లపాడు,బెల్లందొడ్డి, అలారుదీన్నే, కొత్తపేట, పుల్లాపురం, దేవనకొండ, తెర్నేకల్ తదితర గ్రామాల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ రైతుల పంట పొలాల పై దాడి చేస్తున్న జింకల బారి నుండి రైతాంగాన్ని కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ , రైతు సంఘ మండల కార్య దర్శి సూరి, అశోక్ , వ్యవసాయ కమిషన్ మండల కార్యదర్శి మాహబూబ్ భాష, నాయకులు గాజుల శ్రీనివాసులు, యూసుఫ్ భాష, శుక్రవారం మండల తాసిల్దార్ ఈశ్వరయ్య శెట్టికి వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఆశతో ఖరీఫ్ సీజన ప్రారంభించిన రైతన్నలకు జింకల రూపంలో తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని రైతులు సాగు చేసుకున్న వేరుశనగ, పత్తి, టమోటా, మిరప తదితర పంటలపై దాడి చేస్తూ పంటలను నాశనం చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయని సంబంధిత అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా జింకల పార్కు ఏర్పాటు చేస్తామని పదే పదే హామీ ఇస్తున్న ఆచరణలో మాత్రం చేయడం లేదని వెంటనే జింకల పార్కు ఏర్పాటు లేదా జింకల తరలింపు కార్యక్రమాన్ని చేపట్టి రైతులను ఆదుకోవాలని వారుకోరారు.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# రుద్రభూమికి స్థలం సేకరణను పరిశీలిస్తున్న ఆర్డీవో





## ఉప్పాడ శివారు గ్రామాలు రోడ్డు ప్రక్కనే దహన సంస్కారాలు

**యు కొత్తపల్లి, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉప్పాడ శివారు గ్రామాలు పల్లిపేట బర్మా కాలనీ సుబ్బంపేట గ్రామాలకు ఎన్నో సంవత్సరాలుగా రుద్రభూమి లేక రోడ్డు ప్రక్కనే దహన సంస్కారాలు చేయడం సరైన వసతులు లేక వర్షం వచ్చినా ఎండ వచ్చిన నానా ఇబ్బంది పడేవారు. ఇదే అంశంపై గతంలో ఎన్నోసార్లు పత్రికలో కథలు రాశాం అధికారులు స్పందించి మూడు గ్రామాలకు కొంత స్థలం అప్పటి ఎమ్మార్వో శివకుమార్ ఆర్డిఓ ఇచ్చినప్పటికీ ఆ స్థలం ఆచరణలో రాలేదు. మొన్న మూడు గ్రామస్తులు ప్రజలు కాకినాడ జిల్లా కలెక్టర్ 15 తారీకున గ్రీవెన్స్ లో రుద్రభూమి సమస్యపై ఫిర్యాదు చేయగా ప్రస్తుతం ఇదే అంశం తెరపైకి రావడంతో ప్రస్తుత కాకినాడ ఆర్డిఓ ఈట్ల కిషోర్ యు కొత్తపల్లి మండలం తాసిల్దార్ ఎం సుందర్ రాజ్ రుద్రభూమికి స్థలం పరిశీలించారు ఎస్ పి జి ఎల్ ఫ్యాక్టరీకి ఆడుకునే ఉన్న ఇళ్ల స్థలాలకు కేటాయించిన 25 ఎకరాల స్థలంలో ఈ మూడు గ్రామాల వారికి ఒక ఎకరం 60 సెంట్లు కేటాయిస్తామని. ఈ ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ వారికి పంపిస్తామని ఆర్డిఓ తెలిపారు. ఈ స్థల సేకరణలో మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పొన్నాలు. సర్వేర్ రెవెన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు మేరుగు భూషణం, పట్టా శివ, పంతాడ అప్పారావు, వనమాడి ఎల్లారావ్, దాసరి అర్జున్ రావు. లోవరాజు. జగన్నాథరావు, రాము ఎస్ పి జి ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇదేం ' కర్మ " (అప్పటి కథనం సెప్టెంబర్ 7)**

**వర్షం చితిపై పడకుండా బరకమే నీడ**

**దహన సంస్కారాలకు ఆ పది మంది కాపలా**

**శాశ్వత నిద్ర కు ఆరడుగుల నేల కరువు**

**ఉప్పాడ శివారు సుబ్బంపేట బీచ్ రోడ్డు సమీపంలో**

మనిషి మరణించిన.. కష్టాలే ఎదురవుతున్నాయి. మృతదేహాన్నికి అంత్యక్రియలు నిర్వహించేందుకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు వివరాల్లోకి వెళితే ఉప్పాడ మేజర్ పంచాయతీ గ్రామ శివారు పల్లి పేట కొత్తపట్నం బర్మా కాలనీ సుబ్బంపేట గ్రామ వాసులకు బీచ్ రోడ్డు కి ఆరడుగుల దూరంలో ఖననం మరియు దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు . దీనిపై ఎన్నో సార్లు వార్తాకథనాలు వ్రాసిన పట్టించుకున్న దాఖలాలు లేవు బ్రతికి ఉన్నంత సేపు ఎంతో హుందాగా బతికిన ఆఖరి మజిలీ కి సరైన వసతులు లేక వర్షం చితిపై పడకుండా ఆ పది మంది కలిసి బరకాల నీడలో సంస్కారాలు పూర్తి చేసారు. ఇది ఎంత అమానుషం.... ఇటువంటి విషయాలు చూస్తుంటే మానవత్వం చచ్చిపోయింది అనిపిస్తుంది. ఈ చుట్టు ప్రక్కల జీవించే వారందరూ మత్స్యకారులు కావడంతో సముద్ర వేటకు వెళ్లి ఆ సంపాదనతో జీవనం సాగిస్తుంటారు. ఈ గ్రామాల్లో ఎవరైనా చనిపోయినా ఇదే పరిస్థితి నిలువ నీడ ఉండదు బీచ్ రోడ్ కి ఆరు అడుగుల దూరంలో అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు . ఇదే రహదారిపై ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు ప్రయాణం చేస్తుంటారు కానీ ఎవరు పట్టించుకునే నాథుడు లేరు సినిమా చూసినట్లు చూస్తూ ఉంటారు ఈ ఒక్క గ్రామమే కాదు మండలంలో చాలా గ్రామాలు రుద్ర భూములకు వసతులు లేక ఇదే పరిస్థితి ఈనాడు గ్రామాల ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి కానీ మరణించిన మనిషి ఆత్మకు ప్రశాంతత లేని సంస్కారాలు నిర్వహిస్తున్నారు పూడ్చిపెట్టేందుకు ఆరడుగుల స్థలం దొరకని పరిస్థితి గ్రామాల్లో దాపురించింది. ఖననం మరియు దహన సంస్కారాలు చేసేందుకు కాసింత జాగ లభించక, శ్మశానవాటికలకు స్థలం లేకపోవడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో పొలం గట్లపైన, లేదంటే సమాధుల పైనే మృతదేహాలను పూడ్చిపెడుతున్నారు. మనిషి బతికున్నప్పుడు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని పాలకులు.. చనిపోయిన తర్వాత గ్రామాల్లో అంత్యక్రియలు చేసేందుకైనా ఆరడుగుల స్థలాన్ని సైతం ఇవ్వలేకపోతున్నారు. పుట్టినప్పటి నుంచి చనిపోయినంత వరకు నిత్యం అనేక సమస్యలతో సతమతమయ్యే మనిషికి చనిపోయాక కూడా ఇక్కట్లు తప్పడం లేదు. మండలాలు, గ్రామాల్లో శ్మశానవాటికల కోసం స్థలాలు లభించని పరిస్థితులు నెలకొన్నాయి.

**సమాధుల మీదే ఖననం.. హా**

గ్రామాల్లో శ్మశాన వాటికల స్థలాలు లేక సమాధుల మీద మృతదేహాలను పూడ్చివేసి తిరిగి సమాధులు నిర్మిస్తున్నారు. శవాలను ఖననం చేయడానికి గుంత తవ్వితే అందులో గతంలో ఖననం చేసినవారి అస్తికలు బయటపడుతున్నాయి. మరో మార్గం లేక అస్తికలను తొలగించి తిరిగి ఆ స్థలంలోనే మృతదేహాలను ఖననం చేస్తున్నారు. శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలం క్రితం ఉపాధి హామీ పథకంలో శ్మశాన వాటిక ఏర్పాటు కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నా ప్రయోజనం కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శ్మశానవాటికలకు స్థలాలు కేటాయించి నిర్మించాలని సరైన సౌకర్యాలు కల్పించాలని ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజున ఈ భూమ్మీద నుండి వెళ్లిపోవాల్సిందే ఉన్నంతసేపు నీది నాది అని కొట్టుకుంటారు పోయాక ఏదీ శాశ్వతం కాదు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి



**యు కొత్తపల్లి, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల ప్రజాపరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉప్పాడ 1 స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కిట్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు వారికి స్కూల్ బ్యాగ్ యూనిఫామ్, బెల్ట్, షూ పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థిని విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ వహించాలని అదేవిధంగా భవిష్యత్తులో మంచి భవిష్యత్తు తో సమాజంలో మెలగాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఆచరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరిజాన్ గ్రామ పెద్దలు గంటా విజయ్ కుమార్ చోడిపిల్లి ప్రసాద్ రాచపిల్లి సనపయ్యా సోదే రవికిరణ్ మేరుగు జగదీష్ మడద రవి మామిడి సూరిబాబు మైలపిల్లి రవి, దాసరి కట్లు బొందు చిరంజీ నీలపిల్లి ప్రభుదాస్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ




**యు కొత్తపల్లి, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనమును పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ కు సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించి ఉప్పాడ కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడుకు కు పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి -ఏఐఎస్ఎఫ్




**బేతంచెర్ల, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ ను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులతో ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో మినరల్ వాటర్ లేక కలుషితమైన బోరు నీరు తాగుతున్నామన్నారు వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు రాత్రి వేళల్లో కరెంటు లేక అంధకారంలో ఉన్నామన్నారు సరిగ్గా కూర్చోడానికి బెంచీలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు అదేవిధంగా విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి ట్రంకు పెట్టెలు దుప్పట్లు దుస్తులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని,నాణ్యమైన భోజనం అందించాలని,విద్యార్థులకు సరిపడు బాత్రూం లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ భాస్కర్ రోహిత్ దుష్యంత్ అనిల్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కాళేశ్వరం విహారయాత్ర

**హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ లీడర్లంతా కాళేశ్వరం విహార యాత్రకు వెళ్లారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కుంగిన పిల్లర్లు చూసి కేటీఆర్ మాట్లాడాలన్నారు. కాళేశ్వరం అప్పులకు కేసీఆరే బాధ్యుడన్నారు. 30 వేల కోట్ల ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఫైరయ్యారు. వాస్తవాలను కప్పి పుచ్చుకోవడానికే విహారయాత్రల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు. చేసిన తప్పులకు శిక్ష తప్పదన్నారు జీవన్ రెడ్డి. ఇప్పటికైనా కేసీఆర్ వాస్తవాలు గ్రహించి..తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భాగంగా కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శించిన సంగతి తెలిసిందే.

# బెంగళూరు నుండి కర్నూలుకు విమాన సర్వీస్ పునరుద్ధరణ

**త్వరలో కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీస్**

**నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి**

**డిల్లీ, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

బెంగళూరు నుండి కర్నూలుకు (ఓర్వకల్లు) విమాన సర్వీస్ పునరుద్ధరణ జరిగినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఎంపీ శబరి మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా పరిధిలోని ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి గతంలో ఇండిగో ఎయిర్ లైన్స్ విమానాయ సంస్థ బెంగళూరు నుంచి కర్నూలుకు( ఓర్వకల్లు )సర్వీస్ నడిపేదని కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ విమాన సర్వీస్ రద్దు అయిందని, దీంతో బెంగళూరు నుండి కర్నూలు కు( ఓర్వకల్లు )వచ్చే విమాన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర విమానాయ శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో బెంగళూరు నుండి కర్నూలుకు( ఓర్వకల్లు )విమాన సర్వీస్ ను పునరుద్ధరించినట్లు ఆమె తెలిపారు. ఈ సర్వీస్ ఆగస్టు 18 వ తేది నుండి సోమ, బుధ, శుక్రవారం లలో నడుస్తుందని శబరి వివరించారు. కర్నూలు( ఓర్వకల్లు )విమానాశ్రయం నుండి ప్రస్తుతం చెన్నై టూ కర్నూలు, కర్నూలు టూ వైజాగ్ విమాన సర్వీస్ లు నడుస్తున్నాయని, ఆగస్టు 18 నుంచి బెంగళూరు టూ కర్నూలు ( ఓర్వకల్లు )కు విమాన సర్వీస్ నడవబోతుందని, అలాగే కర్నూలు నుండి విజయవాడ కు విమాన ప్రయాణికుల డిమాండ్ అధికంగా ఉందని ఈ సమస్యను కూడా కేంద్ర విమానాయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కు వివరించగా కర్నూలు టూ విజయవాడ కు విమాన సర్వీస్ ను అక్టోబర్ నెలాఖరులోగా నడిపేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి తెలిపారు. కర్నూలు ( ఓర్వకల్లు )విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని, రన్ వే వెడల్పు, పొడగింపుకు, రాత్రి వేళలో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు అవసరమయ్యే విద్యుధీకరణ పనులకు రూ.113 కోట్ల తో కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వాటి మంజూరుకు కూడా కృషి చేస్తున్నామని శబరి వివరించారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । జూలై । 27 । 2024
జనరల్ న్యూస్
05

# పండ్ల తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**
**బిందు తుంపర్ల సేద్యంపై రైతులకు అవగాహన కల్పించి లక్ష్యాన్ని సాధించండి**



**బేతంచర్ల, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

జిల్లాలో ఉద్యాన పంటలు, బిందు తుంపర్ల సేద్య వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లి,బుగ్గాని పల్లి,కె.కె.కొట్టాల సమీపంలోని బిలసర్గం గుహలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని, ప్రభుత్వం నిర్దేశించిన 5 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్య లక్ష్యాన్ని సాధించే క్రమంలో రైతులను ప్రోత్సహించాలని ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. మొదటగా బలపాలిపల్లి గ్రామంలో గత సంవత్సరం మామిడి తోటకు డ్రిప్ సౌకర్యం కల్పించిన రైతు పొలాన్ని కలెక్టర్ సందర్శించి ఎంత సబ్సిడీ వచ్చిందని, ఏ పంట వేశారు,ఎన్ని ఎకరాల పొలం ఉందని మహిళా రైతు కృష్ణవేణమ్మను అడిగి తెలుసుకున్నారు. 4.6 ఎకరాలలో మామిడి పంట వేశానని,రూ.2.3 లక్షల డ్రిప్ పరికరానికి సబ్సిడిపోయి రూ.27 వేలు చెల్లించానని, బిందుసేద్య వినియోగం వల్ల పంట సాగుకు బాగా వచ్చిందని రైతు కృష్ణవేణమ్మ కలెక్టర్ కుతెలిపారు.గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి,జీవన్ చౌదరి,జువ్వాజి వెంకటేశ్వర్లు,ఈశ్వరయ్యలు వీధి లైట్లు,త్రాగునీటి సమస్య,స్మశానవాటిక సమస్యలను తీర్చాలని వినతిపత్రాన్ని అందచేశారు.అలాగే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన మామిడి ప్లాంటేషన్ ను కలెక్టర్ ప్రారంభించారు.మామిడి మొక్కలు ఎక్కడినుండి దిగుమతి చేసుకుంటున్నారు,ఉపాధి కూలీలు ఎన్ని గంటలు పని చేస్తున్నారు,రోజుకు ఎంత కూలి ఇస్తున్నారు,ప్రతిరోజు రూ. 300 లకు తక్కువ కాకుండా కూలి గిట్టుబాటు వుండే విదంగా పనులు కల్పించాలని ఎంపీడీఓ, ఏపీఓను ఆదేశించారు.అనంతరం బిలసర్గం లోని పురాతన గుహలను సందర్శించి అక్కడి ఆహ్లాదకర వాతావరణంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. 26 ఎకరాలలో ఉన్న గుహలకు నెలకు ఎంతమంది పర్యాటకుల గురించి,ఆదాయ వివరాలను పర్యాటకశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.బిలసర్గం గుహలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని,అలాగే నిర్మించిన రెస్టారెంట్ ను తక్షణమే ప్రారంభించి నాణ్యమైన తినుబండారాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారిని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో పర్యటించే విఐపి లను ఇక్కడికి తీసుకోవచ్చి తిలకించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం బుగ్గానిపల్లి తండాలో డ్రాగన్ ఫ్రూట్ వేసిన రైతు పొలాన్ని కలెక్టర్ పరిశీలించి ఎన్ని రోజులలో పంట వస్తుంది,మార్కెటింగ్ సదుపాయం ఎలా చేస్తున్నారని సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.బుగ్గానిపల్లి తండాలో ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఎంఐపి పిడి సత్యనారాయణ,డ్వామా పిడీ రామచంద్రారెడ్డి,ఏపీడి బాలాజీ నాయక్,ఎంపిడిఓ రవి ప్రసాద్,వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్,డిప్యూటీ తాసిల్దార్ మధు, ఏపీఓ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన చెక్ డ్యాం కాలువ, కట్ట కింద లీకేజీ





**పెబ్బేరు, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలో చిల్మెల్ల సమీపన తాటిమాను గతంలో కొన్ని సంవత్సరాల క్రితమే డ్యాం నిర్మించారు గండ్లు పడడం కట్ట కింద లీకేజీలు కావడం, ఆయకట్టు చెక్ డాం 2016లో కొందరు కాంట్రాక్టర్లు కలిసి మైనర్ రిపేర్ చేసి పైపై మెరుగులు అద్దినట్లుగా పనులు చేశారు. దాని వ్యాయా నిర్మాణనికి 15 లక్షలు హెచ్చించారు.ఇప్పటికీ ఆ చెక్ డ్యాము, కాలువలు ధ్వంసం కావడంతో మట్టి తేలిపోయి ధ్వంసం అవడం జరిగింది. అదేవిధంగా డ్యాము వెనక భాగాన చాలా ఇసుక మేదు పెట్టింది, ముందుకు ఉండే రైతుల పొలాలకు నీరు పోవడం లేదు ఈ చెక్ డాం ఆయకట్టు కింద దాదాపుగా 70 ఎకరాల సేద్యము జరుగుతుంది. అందుకు చేద్దాం కింది రైతులు నీళ్లు రాక ఆందోళన చెందుతున్నారు అందుకు సంబంధిత అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే,చొరవ తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని కోరుతూన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దేవన్న గౌడు రవీందర్ గౌడ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిజెపి క్యాంపులో వనమహొత్సవ కార్యక్రమం పాల్గొన్న సిఐ రాంబాబు





**ఎస్సై హరిప్రసాద్ రెడ్డి విద్యార్థులు పలువురు**

**పెబ్బేరు, జూలై 26 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీ లో శుక్రవారంరోజు వనమహొత్సవం కార్యక్రమం లో భాగంగా జూరాల ప్రియదర్శిని క్యాంపులో గల, పోలీస్ స్టేషన్ స్థలంలో 100 మొక్కలను నాటించడము జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తకోట సి ఐ రాంబాబు, ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి , స్థానిక తాసిల్దారు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు,ఆటో, జీప్ అసోసియేషన్ మెంబెర్స్ పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి ఆక్సిజన్ పెంచాలని, చెట్లను నాటి కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని వారు తెలియజేశారు.

# గత ప్రభుత్వ హయాంలో ప్రకటన దోపిడీ

**సొంత పత్రికకు ప్రకటనల ద్వారా వందల కోట్లు**
**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో టిడిపి సభ్యుల ఆందోళన**
**సబాసంఘం వేయాలన్న డిమాండ్ పరిశీలిస్తామన్న మంత్రి**

**అమరావతి,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలని తెదేపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని.. దీనిలో పక్షపాత ధోరణి ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఏబీసీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్) నివేదికకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో పౌరసంబంధాల శాఖ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ది కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు. సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు. ఒక్క సాక్షి పత్రికకే రూ.400కోట్ల మేర కేటాయించారని మంత్రి తెలిపారు.పత్రికలకు వైసీపీ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చే విషయంలో భారీ కుంభకోణం జరిగిందని సమాచారశాఖ మంత్రి పార్థసారథి ఆరోపించారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడంలో పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్క సాక్షి పత్రికకే మొత్తం రూ. 420 కోట్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చారని, ఒక జీవోను అడ్డుపెట్టుకుని అధికారులు విచ్చలవిడిగా వ్యవహరించారని, స్పీకర్‌తో మాట్లాడి హౌస్ కమిటీ వేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విజయకుమార్ రెడ్డిని రిలీవ్ చేయకుండా సీఎస్, ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారని తేలిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. సర్కులేషన్ ప్రకారం కూడా అధికారులు వ్యవహరించలేదని, దీనిపై విచారణ చేసి.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. సమాచార శాఖ ప్రజలు కోసం కాకుండా... జగన్ కోసం పని చేసిందని, ప్రకటనల్లో చంద్రబాబును విమర్శించారని.. ఇటువంటి ధోరణి గతంలో లేదని నక్కా ఆనంద్ బాబు అన్నారు. సాక్షికి రూ. 390 కోట్లు ఇచ్చారని, అలాగే సర్క్యు లేషన్ లేని ఇంగ్లీష్ పత్రికలకు కోట్ల రూపాయలు దోచి పెట్టారని ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియా ద్వారా ఎన్నికల్లో సర్వే చేయించారని, డిజిటల్ మీడియా ద్వారా వందల కోట్లు దోచి పెట్టారని, సాక్షి ఉద్యోగులను ఇందులో పెట్టారని విమర్శించారు. ఎ డ్రీమ్ అనే చెత్త ఛానల్‌ను తీసుకువచ్చి పదవి కట్టబెట్టారని, దేవేందర్ రెడ్డిని తీసుకువచ్చి చైర్మన్‌ను చేసి దోచి పెట్టారని నక్కా ఆనంద్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొన్ని అనుకూల మీడియాలను అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా జగన్ వ్యవహరించారని, సచివాలయాలకు, వాలంటీర్లకు సాక్షి పేపర్లు కట్టబెట్టడం చేశారని, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని బెందాలం అశోక్ ఆరోపించారు. దీనిపై వెంటనే హౌస్ కమిటీ వేయాలని.. సొమ్మును రికవరీ చేయాలని ఆయన కోరారు. ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రిని డిపార్ట్‌మెంట్ తప్పుదోవ పట్టించిందని, సాక్షికి రూ. 292 కోట్లు, ఈనాడుకు రూ.190 కోట్లు, ఆంధ్రజ్యోతికి రూ. 21 లక్షల ప్రకటనలు ఇచ్చారని శ్రావణ్ కుమార్ అన్నారు. ఏబీసీ సర్క్యులేషన్ ప్రకారం చేయలేదని ఆరోపించారు. ఇది పెద్ద కుంభకోణమని...దీనిపై. వెంటనే విచారణ చేయాలని కోరారు. సర్క్యులేషన్ పెంచుకోవడం కోసం వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి ప్రభుత్వ సొమ్ముతో సాక్షి పత్రిక కొనిపించారని విమర్శించారు. ఈ డబ్బంతా సీఎం ఛానల్, పేపర్‌కు ఇచ్చారన్నారు. ఐదేళ్లు దోచుకున్నారని, కమిషనర్ విజయకుమార్ రెడ్డికి బదిలీ అయిందని, విచారణ పూర్తి అయ్యేవరకు ఆయనను రిలీవ్ చేయకూడదన్నారు. అడిషనల్ కమిషనర్ కస్తూరిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పథకంను నాలుగుగా విభజించి ప్రకటనలు ఇచ్చారన్నారు. జగన్ కోసం, సాక్షి మీడియాకు లాభం చేకూర్చేందుకు ప్రకటనలు ఇలా ఇచ్చారని ఆరోపించారు. జగన్ కుటుంబం అనుచిత లబ్ది పొందిందన్నారు. అనుచిత లబ్ది చేకూర్చిన సొమ్మును రికవరీ చేయాలన్నారు. ప్రభుత్వం , పాలకులు మారారని.. అధికారులు మాత్రం మారలేదని అన్నారు. ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రకటనలు చూస్తే పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని, పక్షపాత ధోరణి లేదని మంత్రి ఎలా చెబుతారని ధూళిపాళ నరేంద్ర అన్నారు. సభను తప్పుదోవ పట్టించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సత్వరమే పెద్దవాగు మరమ్మత్తులు

**ఈ సీజన్లోనే నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు**
**అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు.ఈ వానాకాలంలోనే రైతులకు సరిపడ సాగునీరు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మత్తులు, బండ్ ఫార్మేషన్ అప్రోచ్ కెనాల్ పనులు కోసం అడిగినే వెంటనే స్పందించి సీఎం రేవంత రెడ్డి , నీరు పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేసిన్నట్లుగా ఆయన తెలిపారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు కింద రైతుల పంటలకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు

### కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷-లలెముల, పాలమూరు- రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజె క్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు.కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు.

## అసైన్డ్ భూములపై ఆక్రమదారుల పెత్తనం

**గిద్దలూరు, జులై 26 (పీపుల్స్ మోటివేషన్):-**



ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ఓబులాపురం తండా గ్రామానికి చెందిన మూడవత్ లక్ష్మమ్మ లింబే నాయక్ దంపతులకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని అదే గ్రామానికి చెందిన దేశవత్ దేవళి భాయ్ హనుమా నాయక్ దంపతులు ఆక్రమించుకొని దొంగ అగ్రిమెంట్ కాగితాలను మూడవ లక్ష్మమ్మ కి తెలియకుండా సృష్టించుకుని అందులో ఉన్న సాక్ష్యాలకు కూడా ఆ విషయం తెలియకుండానే కొనుగోలు అగ్రిమెంట్ ని చేసుకుని ఆ భూమిని ఆక్రమించుకున్నారు. ఈ విషయమై మూడవ లక్ష్మమ్మ మనవడైన మూడవత్ కాశ్య నాయక్ వారి కుటుంబ సభ్యులు పొలం మీదికి వెళ్ళగా ఆక్రమణ దారులు దాడి చేసి కాశ్య నాయక్ ని గాయపరిచారు. పైన తెలిపిన భూ సమస్యని పరిష్కరించమని పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన సరైన పరిష్కారం చేయక, ఆక్రమణదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని కాశ్య నాయక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.



# కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి





### సైనికుల త్యాగాలను దేశం మరవదు
### ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
### పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
### షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం

**లద్దాఖ్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుంటున్నారని తెలిపారు. మౌళిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

# పంప్‌హౌస్‌లు మీరు ఆన్ చేస్తారా..మమ్మల్ని చేయమంటారా?

### అసెంబ్లీ ముగిసేలోగా కాళేశ్వరం పంపులు ఆన్ చేయండి
### లేకుంటే రైతులతో వచ్చి మేమే ఆన్ చేస్తాం
### కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు
### రోజుకు 2 టిఎంసిలు ఎత్తి పోసే అవకాశం
### ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు
### కాళేశ్వరంపై సర్కార్‌కు కెటిఆర్ అల్టిమేటమ్
### బిఆర్ఎస్ బృందంతో కలసి పంపుహౌజుల పరిశీలన

**హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థ్యం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్‌మానేరు గత ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విషప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం పక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్‌కు లేదు.' అని కేటీఆర్ విమర్శించారు. న్నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అని ÷ర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ, మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళ్లుండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ వెంట సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం | జూలై | 27 | 2024

జనరల్ న్యూస్




# కాళేశ్వరం వ్యయం అడ్డగోలుగా పెంచారు

**మేడిగడ్డ పంపింగ్‌తో భారీ నష్టం జరిగే ప్రమాదం**
**పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు**
**కొట్టుకుపోతే భద్రాచలం సహా 44 గ్రామాలు మునక**
**రూ.94 వేల కోట్లు ఖర్చుతో కేవలం 9**
**3 వేల ఎకరాల ఆయకట్టు**
**చేసిన తప్పిదాలకు**
**కెసిఆర్, కెటిఆర్‌లు క్షమాపణలు చెప్పాలి**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్**

**హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

కమిషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారని అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్‌ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్‌ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్‌ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్ట్‌ల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు కేసు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. ఎన్డీఎస్‌ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తప్పులు చేసినందుకు ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# భగవంతుని సేవలో అందరం పాలుపంచుకుందాం...

**దేవదేవుని ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలి...**
**చంద్రబాబు సారధ్యంలో సుభిక్ష ష్ట్రంగా రూపొందాలి...**
**టీటీడీ నిత్యాన్నదాన పథకానికి కూరగాయల అందజేత దాతలను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు**

**విజయవాడ,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

సమాజంలో వివిధ వర్గాల వారు భగవంతుని అనుగ్రహం కోసం చేస్తున్న ఆరాధనతో సమానమైన సంతృప్తి లక్షలాది మందికి అన్న ప్రసాదం అందిస్తున్న స్వామివారి నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు అందించడంలో కూడా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ హోల్సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై దేవ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో

రాష్ట్రంలో ప్రజానీకం సుఖ సంతోషాలతో జీవించేలా వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు పొందేలా సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రతి పనిలోనూ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. పదిమంది మేలు కోసం పనిచేసే ప్రతి ఒక్కరిపై భగవంతుడు అనుగ్రహం ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రాణాలను కాపాడింది కూడా వెంకటేశ్వరుడేనని గుర్తు చేశారు. అంతటి మహిమాన్వితమైన దేవుని సన్నిధిలో లక్షలాది మందికి నిత్యాన్నదానం నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అందిస్తున్న సేవలలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అభిలషించారు. భక్తులు స్వామివారి ప్రసాదాన్ని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వరస్వామి వారే భక్తుల కోసం పంపినట్టుగా భావించే స్థలంలో ఆహారం స్వీకరించేందుకు ప్రతి భక్తుడు ఇష్టపడతారన్నారు. టువంటి సేవలకు సహాయ సహకారం అందిస్తున్న సత్యదేవ వెజిటబుల్స్ నిర్వాహకులను అభినందించారు. ÷ార్మిక కార్యక్రమాల నిర్వాహకులు మరడ నాగేంద్ర (నాగు) మాట్లాడుతూ దివంగత ధార్మికవేత్త మండవ కుటుంబరావు 2004లో ప్రారంభించిన ఈ మహోజ్వల కార్యక్రమం ఆయన మరణానంతరం ఎంతోమంది సేవాతత్పరుల దాతృత్వంతో నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఉండే మత విశ్వాసాల ఆధారంగా వారి వారి విశ్వాసాల ప్రకారం భగవదనుగ్రహం పొందడం కోసం చేసే సేవలలో ఆహారం పంపిణీ చాలా ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఇటువంటి సేవలు అందించేందుకు ఆర్థిక శక్తి తో పాటు భగవంతుని అనుగ్రహం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎంతోమంది దాతలు తనతో కలిసి రావడం భగవదనుగ్రహమేనన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని, అటువంటి సేవలో తమలాంటి స్వామి వారి భక్తులు కూడా పాల్గొనేందుకు అవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బృహత్కార్యక్రమంలో అయ్యప్ప ట్రావెల్స్ అధినేత చిట్టిబాబు, మండవ శ్రీనివాస్, బి. దుర్గాప్రసాద్, ఆర్. సోమేశ్వరరావు, శీలంశెట్టి చిన్న, వర్రె అప్పారావు, ద్వారకానాథ్, మేడిచర్ల వెంకట్రావు దితరులతో సహా పలువురు ధార్మిక, వాణిజ్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

**అదేదో అసెంబ్లీకి వచ్చి చేస్తే..సమాధానం ఇచ్చేవాళ్లం**
**జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి లోకేశ్**

**అమరావతి,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాగా.. 'ఏపీలో హింసాకాండ' అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించాలంటూ పార్టీ నేతలతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో హింసాకాండ చెలరేగిపోతోందని.. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతీకార చర్యలను ప్రోత్సహించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాడులు, దౌర్జన్యాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుయ్యబట్టారు. ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో జగన్ పదేపదే లోకేష్ రెడ్ బుక్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అయితే వైసీపీ అధినేత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. జగన్‌కు రెడ్ బుక్ అంటే భయంపట్టుకుందని... ఢిల్లీ వెళ్ళి అక్కడ కూడా రెడ్ బుక్ అని మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక ఎన్నికల కసరత్తులో సిఎం రేవంత్

**త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణకు సిద్ధం**
**స్థానిక ఎన్నికలపై అధికారులతో సమీక్ష**
**త్వరలోనే వివరాలు వెల్లడించనున్న ప్రభుత్వం**

**హైదరాబాద్,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**



తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. దీనికితోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# మరోమారు ఉదారత చాటుకున్న లోకేశ్

**విదేశాల్లో మెడికల్ స్టూడెంట్‌కు వ్యక్తిగత సాయం**

**అమరావతి,జూలై26(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. విదేశాల్లో చదువుతున్న తమ కుమార్తెకు పీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామంటూ ఆ కన్న తండ్రి ప్రజా దర్బార్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై నారా లోకేశ్ వెంటనే స్పందించారు. ఆయన.. తన వ్యక్తిగత నగదును ఆ విద్యార్థిని చదువు కోసం చెక్కు రూపంలో అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని చినకాకానికి చెందిన గండికోట కార్తీక.. ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) కోర్సు 4వ సంవత్సరం చదువుతోంది. అయితే గత జగన్ ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్యకు ఎటువంటి సాయం అందలేదు. దీంతో ఆమె ఉజ్బెకిస్థాన్ వెళ్ల లేకపోయింది. అలాంటి వేళ.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన తమ బిడ్డ చదువుకు సాయం అందించాలంటూ.. ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసు కోవాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆ క్రమంలో ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీ నాటికి కార్తీక 4వ ఏడాది ట్యూషన్ ఫీజు చెల్లించి.. కళాశాలకు వెళ్లాల్సి ఉంది. ఇక విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్త గైడ్ లైన్స్ రూపొందించ లేదు. దాంతో ప్రభుత్వం పరంగా విద్యార్థిని కార్తీకకు నేరుగా సాయం అందించే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో మంత్రి లోకేశ్ తనదైన శైలిలో స్పందిస్తూ.. కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలు తన సొంత నిధుల నుంచి సమకూర్చాలంటూ సిబ్బందిని ఆదేశించారు. అందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేశ్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసంలో విద్యార్థిని కార్తీకకు స్వయంగా అందజేశారు. తొలుత ట్యూషన్ పీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆమెకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. అలాగే విదేశీ విద్య పథకానికి నూతన గైడ్ లైన్స్ రూపొందించిన అనంతరం ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని విద్యార్థిని కార్తీకకు ఆయన భరోసా కల్పించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# తెలుగువారు కళకు ప్రాధాన్యం ఇస్తారు

## దేవర విశేషాలను వివరించిన జాన్వీకపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్ అగ్ర హీరో ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. గత నాలుగు రోజులుగా ఆమె తాజా చిత్రం 'ఉలఝ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉంది. ప్రతి ఇంటర్వ్యూలోనూ తారక్ గురించి ప్రస్తావిస్తోంది. అతని యాక్టింగ్, డాన్స్ గురించి పదేపదే చెబుతోంది. వీరిద్దరూ కలిసి 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఈ మేరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవర సినిమా షూటింగ్ అనుభవాలను షేర్ చేశారు జాన్వీ కపూర్. 'తెలుగువారి పనితీరు నాకు ఎంతో ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు వారి వ్యవహారం హుందాగా ఉంటుంది. కథపై నమ్మకంతో పని చేస్తారు. ప్రస్తుతం నేను 'దేవర'లో నటిస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై ఓ పాటను చిత్రీకరించారు. తారక్ డాన్స్ వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం ఈజీగా ఉంది' అని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి చెబుతూ 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా ఫ్యాన్స్ నన్ను చూసి గర్వించేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు.




## నీహారిక నిర్మాతగా కమిటీ కుర్రోళ్లు

నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందిన తాజా చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' ట్రైలర్ విడుదలయ్యింది. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషించారు. యదువంశీ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా శుక్రవారం చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధూ జొన్నలగడ్డ.. ఇది మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకున్నారు. ఈ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు థాంక్యూ. ఇది చిన్న సినిమా కాదు. కొత్త వాళ్లతో ఇలాంటి విభిన్నమైన చిత్రాన్ని తెరకెక్కిస్తున్నందుకు నిహారికను మెచ్చుకోవాలి. ఓవైపు వ్యాఖ్యాతగా, హీరోయిన్‌గా చేస్తూనే చిత్రాలను నిర్మించడం అంత సులభం కాదు. ఆమెలో ఒక వ్యాపారవేత్తను చూస్తున్నా. ఈ సినిమా మంచి వసూళ్లు అందించాలని కోరుకుంటున్నా. తెలుగు సినిమా ఇప్పుడు మంచిస్థాయిలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా మన సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. తక్కువ బడ్జెట్‌తో నిర్మితమైన చిత్రాలను సైతం ప్రోత్సహిస్తూ మనం మరింత ఉన్నత శిఖరాలకు వెళ్తున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా నిహారిక తమ సినిమా కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ థాంక్యూ చెప్పారు.






## రైటర్‌గా మారిన నటుడు నాని

'హాయ్ నాన్న' తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న నటుడు నాని తదుపరి సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇదిలాఉండగా, ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రైటర్‌గా మారినట్లు తెలుస్తోంది. 'హిట్ 3' కోసం ఆయన కథ రాస్తున్నారని.. దానిని ఆధారంగా చేసుకుని దర్శకుడు శైలేశ్ కొలను స్క్రిప్ట్ సిద్ధం చేయనున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల తెలుగులో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో 'హిట్'కు విశేష ప్రేక్షకాదరణ సొంతమైంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దర్శకుడిగా శైలేశ్‌కు గుర్తింపు తెచ్చిపెట్టాయి. వీటికి కొనసాగింపుగా 'హిట్ 3' తెరకెక్కించనున్నట్లు దర్శకుడు ఇప్పటికే ప్రకటించారు. ఇందులో నాని హీరోగా కనిపించనున్నారు. అర్జున్ సర్కార్‌గా నటించనున్నారు. అయితే, ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడి పాత్ర పోషించనున్నారని సమాచారం. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాని ప్రస్తుతం 'సరిపోదా శనివారం' కోసం వర్క్ చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నాని-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది. ఇందులో నాని మాస్‌లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఈ సినిమా పూర్తైన తర్వాత నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబోలో ఓ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. 'హిట్ 3'ని సైతం త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు, శైలేశ్ కొలను ఈ ఏడాది 'సైంధవ్'తో ప్రేక్షకులను అలరించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com